# శాసన వ్యవస్థ

1. అధికరణం 79 ప్రకారం పార్లమెంట్ అంటే?

జ: **రాష్ట్రపతి, రాజ్యసభ, లోక్‌సభ**

2. మన దేశంలో ద్విసభ విధానాన్ని ప్రవేశ పెట్టిన చట్టం?

జ: **1919 మాంటెంగ్ ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణల చట్టం**

3. రాజ్యాంగం ప్రకారం ప్రస్తుతం లోక్‌సభ సభ్యుల గరిష్ట సంఖ్య? జ: **552**

4. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 525 నుంచి 545కు ఎప్పుడు పెంచారు?

జ: **31వ సవరణ ద్వారా(1973లో)**

5. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 2026 వరకు మార్చరాదని ఏ సవరణ ద్వారా నిర్ణయించారు?

జ: **84వ సవరణ (2001లో)**

6. అధికరణం 330 ప్రకారం లోక్‌సభ మొత్తం సీట్లలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించినవి ఎన్ని?

జ: **ఎస్సీలకు 84, ఎస్టీలకు 46**

7. ఏ రాష్ట్రాల నుంచి ఎక్కువ సంఖ్యలో లోక్‌సభ సభ్యులు ఎన్నికవుతున్నారు?

జ: **ఉత్తరప్రదేశ్-80; మహారాష్ట్ర-48; ఆంధ్రప్రదేశ్-42; పశ్చిమబెంగాల్-42; బీహార్-40; తమిళనాడు-39;**
**మధ్యప్రదేశ్-29; కర్నాటక-28; గుజరాత్-26**

8. ఏ రాష్ట్రాల నుంచి తక్కువ సంఖ్యలో లోక్‌సభ సభ్యులు ఎన్నికవుతున్నారు?

జ: **సిక్కిం-1, నాగాలాండ్-1, మిజోరాం-1**

9. మన రాష్ట్రంలోని లోక్‌సభ సీట్లలో ఎస్సీ, ఎస్టీలకు ఎన్ని సీట్లు కేటాయించారు?

జ: **ఎస్సీలకు 7, ఎస్టీలకు 3**

10. ఏ కేంద్ర పాలిత ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో లోక్‌సభ సభ్యులు ఎన్నికవు తున్నారు?

జ: **ఢిల్లీ (ఏడుగురు)**

11. ఓటింగ్ వయో పరిమితిని 21 నుంచి 18 ఏళ్లకు ఎప్పుడు తగ్గించారు?

జ: **1988లో 61వ సవరణ ద్వారా**

12. అధికరణం 83 ప్రకారం లోక్‌సభ కాల పరిమితి ఐదేళ్లు. ఐతే అధికరణం-85 ప్రకారం కాల పరిమితికి ముందే లోక్‌స భను రద్దు చేసే అధికారం ఎవరికుంది?

జ: **ప్రధాని సలహా మేరకు రాష్ట్రపతికి**

13. లోక్‌సభ కాల పరిమితిని ఐదు నుంచి ఆరేళ్లకు పెంచిన రాజ్యాంగ సవరణ?

జ: **42వ సవరణ**

14. అధికరణం–84 ప్రకారం లోక్‌సభ సభ్యు డిగా పోటీ చేయాలంటే కనీస వయసు?

**జ: 25 ఏళ్లు**

15. లోక్‌సభ సభ్యుడిగా పోటీ చేయడానికి ధరావత్తు రుసుము ఎంత చెల్లించాలి?

**జ: రూ.25 వేలు(ఎస్సీ, ఎస్టీలకు రూ.12,500)**

16. లోక్‌సభకు మొదటి మధ్యంతర ఎన్నికలు ఎప్పుడు జరిగాయి?

**జ: 1971లో**

17. ఎక్కువ కాలం కొనసాగిన లోక్‌సభ?

**జ: 1971లో ఏర్పడిన ఐదో లోక్‌సభ**

18. ఏ లోక్‌సభకు ఎక్కువ మంది మహిళలు ఎన్నికయ్యారు?

**జ: 15వ లోక్‌సభ(59 మంది)**

19. రాజ్యసభ ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తుంది? **జ: రాష్ట్రాలకు**

20. రాజ్యసభ గరిష్ఠ సభ్యుల సంఖ్య?

**జ: 250 (ప్రస్తుత సభ్యుల సంఖ్య – 245)**

21. రాష్ట్రపతి ఏ అధికరణం ప్రకారం సాహి త్యం, సంఘ సేవ, సాంకేతిక, కళా రంగాల నుంచి నిష్ణాతులను నియమిస్తాడు?

**జ: 80 (3)**

22. రాజ్యసభకు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నిక అయ్యే సభ్యుల సంఖ్య?

**జ: 4 (ఢిల్లీ–3, పుదుచ్చేరి–1)**

23. రాజ్యసభ సభ్యులు ఎలా ఎన్నికవుతారు?

**జ: ఎమ్మెల్యేల ద్వారా నైష్పత్తిక పద్ధతిలో**

24. అధిక సంఖ్యలో రాజ్యసభ సభ్యులు ఏ రాష్ట్రాల నుంచి ఎన్నిక అవుతారు?

**జ: ఉత్తరప్రదేశ్ – 31; మహారాష్ట్ర – 19; ఆంధ్రప్రదేశ్ – 18; తమిళనాడు – 18; పశ్చిమబెంగాల్–16; బీహార్–16**

25. తక్కువ సంఖ్యలో రాజ్యసభ సభ్యులు ఏ రాష్ట్రాల నుంచి ఎన్నిక అవుతారు?

**జ: సిక్కిం–1; మేఘాలయ–1; గోవా–1; త్రిపుర–1; నాగాలాండ్–1; మిజోరాం–1; మణిపూర్–1; అరుణాచల్‌ప్రదేశ్–1**

26. రాజ్యసభ సభ్యుల పదవీకాలం?

**జ: ఆరేళ్లు**

27. రాజ్యసభ సభ్యుల ఎన్నిక విధానాన్ని ఎక్కడి నుంచి గ్రహించారు?

**జ: దక్షిణాఫ్రికా**

28. 'పార్లమెంట్ సభ్యుడు పార్టీ ఫిరాయిం పులకు పాల్పడితే సభ్యత్వం కోల్పోతాడు' అని తెలిపే

అధికరణ?

జ: 102

29. ప్రస్తుతం పార్లమెంట్ సభ్యుడి వేతనం?

**జ: రూ. 50 వేలు (పెన్షన్ రూ.20 వేలు)**

30. స్పీకర్ పదవిని ప్రవేశ పెట్టిన చట్టం?

**జ: 1919 మాంటెంగ్ చేమ్స్‌ఫర్డ్ చట్టం**

31. స్పీకర్ పదవి చేపట్టిన మొదటి భారతీ యుడు? **జ: విఠల్‌బాయ్ పటేల్**

32. బిల్లు స్వభావాన్ని బట్టి ఆ బిల్లు సాధారణ లేదా ఆర్థిక బిల్లని ఎవరు నిర్ణయిస్తారు?

**జ: స్పీకర్**

33. పార్లమెంట్ ఉమ్మడి సమావేశానికి ఎవరు అధ్యక్షత వహిస్తారు? **జ: స్పీకర్**

34. హోదా రీత్యా రాజ్యసభకు అధ్యక్షత వహించేవారు? **జ: ఉపరాష్ట్రపతి**

35. రాజ్యసభ మొదటి ఉపాధ్యక్షుడు?

**జ: కృష్ణమూర్తిరావు**

36. శాసన ప్రక్రియను ఎక్కడి నుంచి గ్రహించారు? **జ: బ్రిటన్**

37. బిల్లు ఏ దశలో గెజిట్‌లో చేర్చుతారు?

**జ: ప్రథమ పఠనం**

38. సాధారణ బిల్లు ఆమోదం విషయంలో రెండు సభల మధ్య విభేదాలు తలెత్తితే ఉభయ సభల సమావేశాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారు?

**జ: రాష్ట్రపతి (అధికరణం 108)**

39. ప్రైవేట్ బిల్లు అంటే?

**జ: మంత్రి మండలి సభ్యులు కాకుండా సాధారణ సభ్యులు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశ పెట్టే బిల్లు**

40. పార్లమెంటరీ కమిటీల్లో ప్రాచీనమైంది?

**జ: ప్రభుత్వ ఖాతాల సంఘం. దీన్ని 1921లో ఏర్పాటు చేశారు**

41. ఖాతాల సంఘంలో సభ్యుల సంఖ్య?

జ: 22 (లోక్‌సభ-15, రాజ్యసభ-7)

42. పార్లమెంటరీ కమిటీల్లో పెద్దది?

**జ: ప్రభుత్వ అంచనాల సంఘం (సభ్యుల సంఖ్య-30)**

43. ప్రభుత్వ ఖాతాల సంఘం ప్రస్తుత అధ్యక్షుడు?

**జ:మురళీ మనోహర్ జోషి**

44. ప్రజా పద్దుల సంఘానికి మిత్రుడు, తాత్వికుడిగా కొనసాగేవారు?

**జ:కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్**

45. ప్రభుత్వ అంచనాల సంఘాన్ని 1950లో ఏ కమిటీ సిఫారసు మేరకు ఏర్పాటు చేశారు?

**జ:జాన్ మథాయ్(మొదటి రైల్వే మంత్రి)**

46. ఏ కమిటీ సిఫారసు మేరకు 1964లో ప్రభుత్వ రంగ సంస్థల కమిటీని ఏర్పాటు చేశారు?

**జ:కృష్ణమీనన్ (మాజీ రక్షణ శాఖా మంత్రి)**

47. ప్రభుత్వ ఉపక్రమాల సంఘంలో సభ్యుల సంఖ్య?

**జ:22(లోక్‌సభ-15, రాజ్యసభ-7)**

48. 1997లో ఏర్పాటు చేసిన మహిళ సాధికారిక సంయుక్త కమిటీలో సభ్యుల సంఖ్య?

**జ:30 (లోక్‌సభ-20, రాజ్యసభ-10)**

49. పార్లమెంట్ అధికారాలను నియంత్రించేవి?

**జ:లిఖిత రాజ్యాంగం, న్యాయ సమీక్ష, ప్రాథమిక హక్కులు, సమాఖ్య వ్యవస్థ**

50. చుక్క గుర్తు ఉన్న ప్రశ్నలు అంటే.. ముఖ్యమైన ప్రశ్నలు. వీటికి ఏ విధంగా సమాధానమిస్తారు?

**జ: మౌఖికంగా ఇస్తారు**

51. అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడానికి ఎంత మంది సభ్యుల మద్దతు అవసరం?

**జ:50**

52. మొదటిసారిగా(1961లో) నెహ్రూ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించినవారు?

**జ:జె.బి. కృపలానీ**

53. బడ్జెట్ గురించి తెలిపే అధికరణం?

**జ:112**

54. పూర్తి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం లేనప్పుడు.. రెండు నెలల కోసం తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టొచ్చని తెలిపే అధికరణం?

**జ:116**

55. కేంద్ర బడ్జెట్ నుంచి రాష్ట్ర బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?

**జ:1919 చట్టం ద్వారా**

56. పార్లమెంట్ సమావేశాల్లో శూన్యకాలం(జీరో అవర్) ఎప్పుడు ఉంటుంది?

**జ:ప్రశ్నలు - భోజన సమయాల మధ్య**

57. లేమ్ డక్స్ అంటే ఎవరు?

**జ:గత లోక్‌సభలో సభ్యులుగా ఉండి ప్రస్తుతం పోటీచేసి ఓడిపోయిన వారు.**

58. హంగ్ పార్లమెంట్ అంటే?

**జ:ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాకపోవడం (ఉదా:** 1989, 1991, 1996, 1998, 1999, 2004, 2009)

59. రాజ్యసభ ప్రత్యేక అధికారాల గురించి తెలిపే అధికరణాలు?

**జ:67, 249, 312**

60. విధానసభ సభ్యుల సంఖ్య ఎంత ఉండాలి?

**జ:కనిష్టం 60, గరిష్టం 500**

61. విధాన సభ్యుల సంఖ్య 60 కంటే తక్కువగా ఉన్న రాష్ట్రాలు?

**జ:సిక్కిం-32, మిజోరాం-40, గోవా-40**

62. అధికరణం 332 ప్రకారం మన రాష్ట్ర విధాన సభ స్థానాల్లో ఎస్సీ, ఎస్టీలకు ఎన్ని కేటాయించారు?

**జ:ఎస్సీలకు 48, ఎస్టీలకు 19**

63. ఎన్నో అసెంబ్లీ ద్వారా ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి పదవి చేపట్టాడు?

**జ:పది**

64. విధాన పరిషత్ సభ్యుల సంఖ్యా పరిమితి?

**జ:కనిష్ట-40, గరిష్టం-విధాన సభ సభ్యుల సంఖ్యలో మూడో వంతు**

65. ప్రస్తుతం ఎన్ని రాష్ట్రాల్లో ద్విసభా విధానం ఉంది?

**జ:ఆరు(ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, కర్నాటక, జమ్ముకాశ్మీర్, ఆంధ్రప్రదేశ్)**

66. విధాన పరిషత్ రద్దు, ఏర్పాటుల గురించి తెలిపే అధికరణ? **జ: 169**

67. ఏ రాష్ట్ర విధాన పరిషత్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు?

**జ:జమ్ముకాశ్మీర్**

68. హైదరాబాద్ రాష్ట్ర స్పీకర్‌గా పనిచేసిన ఏకైక వ్యక్తి?

**జ:కాశీనాథరావు వైద్య(1952-56)**

69. మన రాష్ట్ర విధాన పరిషత్ విరామ కాలం?

**జ:22 ఏళ్లు**

## గ్రూప్-2, 2008లో అడిగిన ప్రశ్నలు

**1. ప్రోరోగెషన్ ప్రభావం వల్ల యథాతథంగా ఉండేవి?**

1) బిల్లులు 2) తీర్మానాలు 3) నోటీసులు 4) మోషన్స్

**జ: 1**

**2. పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించేది?**

1) రాష్ట్రపతి 2) ఉపరాష్ట్రపతి

3) ప్రధానమంత్రి 4) లోక్‌సభ స్పీకర్

**జ: 4**

**3. రాజ్యాంగంలోని 112వ అధికరణ దేని గురించి తెలుపుతుంది?**

1)రాజ్యసభ కూర్పు

2)పార్లమెంటు ఉభయ సభల సమావేశం

3)వార్షిక ఆర్థిక నివేదిక



SAKSHI

4) భారత అగంతుక నిధి

**జ: 3**

**4. స్వాతంత్ర్య అనంతరం మొదటి లోక్‌సభ డిప్యూటీ స్పీకర్?**

1) అనంతశయనం అయ్యంగార్

2) జి.వి. మౌళాంకర్

3) సచ్చిదానంద సిన్హా

4) నీలం సంజీవరెడ్డి

**జ: 1**

**5. ఆంధ్రప్రదేశ్‌లో శాసనమండలిని ఎప్పుడు రద్దు చేశారు?**

1) 1986 2) 1963 3) 1985 4) 1987

**జ: 3**

**6. పార్లమెంట్‌లో ప్రభుత్వ రంగ సంస్థల సంఘాన్ని నియమించాలని సలహా ఇచ్చినవారు?**

1) పాలనా సంస్కరణల సంఘం

2) కృష్ణమీనన్ కమిటీ

3) త్యాగి కమిటీ 4) రాజమన్నార్ కమిటీ

**జ: 2**

**7. ఆర్థిక బిల్లును రాష్ట్ర శాసన మండలి ఎన్ని రోజులు ఆపి ఉంచొచ్చు?**

1) 21 2) 30 3) 10 4) 14

**జ: 4**

**8. పార్లమెంట్ భవనాన్ని రూపకల్పన చేసినవారు?**

1) ఎర్నెస్ట్ జార్జ్ 2) హెర్‌బర్ట్ బేకర్ 3) హెరాల్డ్ పీటో 4) ఎడ్వర్డ్ గ్రిగ్

**జ: 2**

**9. మొదటి లోక్‌సభ ఎప్పుడు ఏర్పడింది?**

1)1948 2)1951 3) 1954 4) 1952

**జ: 4**

**10. 14వ లోక్‌సభలో సభా నాయకుడు?**

1) ప్రణబ్ ముఖర్జీ 2) సోనియా గాంధీ 3) అద్వానీ 4) అర్జున్ సింగ్

**జ: 1**

**11. భారత పార్లమెంటును తీవ్రవాదులు ఎప్పుడు ముట్టడించారు?**

1) 2000 2)1999 3) 2003 4) 2001

**జ: 4**